


Designing & Printed by : Sri Sai Keshava Graphics, 9000415679 / 9246575679




www.abhayafoundation.org







We express our heartfelt gratitude to

## Sri Sri Ravi Shankar Gurudev

for blessing and releasing

**"abhaya Aadarshaalu"**

అభయ ఆదర్శాలు

on the eve of **abhaya Pushkara**

On Sunday, the 20th January 2019,

Sandhya Convention Center,

Gachibowli, Hyderabad


# చిరంజీవ

ప్రతిమనిషి ఆనందం కోరుకునేవాడే. ఆ ఆనందం ఏలా పొందాలో కొందరికే తెలుసు. ఎందుకంటే ఆనందం, ధనములో వుందని పరువులు పెట్టి అలసిపోయేవారు కోకొల్లలు. ఆనందం పదవుల్లో బంధుప్రీతిలోవుందనుకొని నిరాశా నిస్పృహల్లో పడిపోయినవారు అసంఖ్యాకం. జీవితం అసంపూర్ణంగా, అసంత్రుప్తితో కన్నులు మూసేవారు నూటికి మూడు వంతులు. ఆత్మ విచారణ అంటు అడవుల్లో, గుహల్లో ధన్యత చెందినవారు చరిత్రలోనే కానీ ఈ కాలంలో లేరు. శాస్త్ర పాండిత్యం, ఐతిహాసిక విశ్లేషణలలో కాకలు తీరినవారు కూడా ఆనందంగా జీవితం గడిపిన దాఖలాలు లేవు. గమ్యం తెలుసుకాని గమనం తెలియదు. జీవితం తెలియదు జీవనము తెలుసు. వస్తు విలువలు తెలుసుకాని, వ్యక్తి విలువలు తెలియవు.

ఈ అసంధిగ్ద పరిస్థుతులలో మార్గం చూపే మార్గదర్శి అవసరం. భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి అసంఖ్యాక ఉపదేశాలని అందిపుచ్చుకొని ముందుకెళ్తున్న కొద్ది మందిలో చిరంజీవి బాలచంద్ర సుంకు ఒకరు అని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఆ ఉపదేశ సారం రెండే రెండు ప్రేమ మరియు సేవ. నిస్వార్థ సేవ నిర్మల ప్రేమకు ప్రతీక. సేవలో ఉన్నత శిఖరం త్యాగం, త్యాగం సామాజిక స్పృహకి స్పందన. అదే మానవుణ్ణి పశుపక్ష్యాదులనుండి వేరు చేస్తుంది.

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారు ఎప్పుడు ఒకమాట అంటుంటారు "నకర్మణా, నప్రజయా, ధనేన, త్యాగేనైకే అమృతస్యమానసు:" నిత్య నైమిత్తిక కర్మలో, బంధుగణం, ధన దారాదులు, అమృతత్వాన్ని ప్రసాదించలేవు. కేవలం త్యాగం ద్వారానే అది పొందవచ్చు. అదియే ఆనంద సిద్ధి ఆ మార్గంలో అద్వితీయమైన ప్రయాణం సంకల్పించుకున్నవాడు చి॥ బాలచంద్ర సుంకు.

హృదయం ఆంగ్లంలో వ్యక్కపరిస్తే ఒకలాగా వుంటుంది. దాన్ని మాతృభాషలో సమతుల్యంగా ప్రకటిస్తే అది ఒక ఆటవెలది. ఈ ప్రయోగం అద్భుతంగా వుందని ఈ పుస్తకం చదివిన వారెవరైనా నమ్మక తప్పదు.



ఆశీస్సులతో..

డా॥కె.యస్. రత్నాకర్
MD, FICP, FICS, FIMSA
హైదరాబాద్

## నా హృదిభావన!

సముద్రము అన్నీ తనలో కలుపుకొని ఉప్పొంగి పోతుంది
నోరు కూడా మనిషికి రుచిని అందిస్తుంది
అందించు కడదాక ఊపిరినిచ్చు గాలి మనిషికి
అందరిని మోయు ఈ భూమి తల్లి
విస్తరించిన నింగి అన్ని ఇచ్చును మనిషికి
గుర్తించ లెరెందుకో సేవలందుకున్న ఈ జనులు
జీవితాన్ని సమర్పించిన సేవా తత్పరులకు,
సహకరించలేరు ప్రోత్సహించలేరు...
జీవితాన్ని అంకితమిచ్చి లోకమంతా వున్న భాదలు తనవిగా చేసి
ఉత్సాహంతో పరుగులిడుతూ అలుపులేని పోరాటం చేస్తున్నాడు ఈ చంద్రుడు

బాలునిగా సాయీశ్వరుని సందేశాలను మదిలో నింపుకొని
తను ప్రారంభించిన సేవా జైత్ర యాత్రకు
ఎందరో మహనీయులు గుర్తించి ఆకర్షితులయ్యారు.
అంచున నిలబడిన నేను ప్రవాహములా సాగిపోతున్న ఈ వ్యక్తి చూస్తూ
ఆనందముతో అందరూ వాడిని  సంపూర్ణ సేవకుడిగా గుర్తించాలని
చేతులెత్తి బాబాను అర్థిస్తూ ఆశీర్వదిస్తున్నాను.



ప్రేమతో...
నాగ జ్యోతి
బెంగళూరు.




సీ॥ ఎవరి బోధనాగ్ని ఎగిసి కాలగ జేసె
నజ్ఞాన తిమిరాంతకయ్యె నాలొ
ఎవరి యార్ద్రత వేద నెడతెంత మూల్గెనో
సేవకై తపియించు సేద గొనగ
ఎవరు త్యాగము లెంచ గేడ్చిరో జాతికై
దేశ భక్తిని చాటు దెసను చూప
ఎవరు నైతికత నిప్పటికి ప్రవచింత్రొ
ముప్పదేండ్లయినను ముక్తి గొనక

తే.గీ॥ అట్టి సోదరి సంరక్ష నార్హమైన
బాలచంద్రుని భాగ్యాల బలముగాగా
వంగి మ్రొక్కెద దేవతై వరము లిడిన
జీవన జ్యోతి సోదరికి జీవితాంతం

## బాలచంద్రుని భావసంద్రం!

భావ ప్రకటనకు, సూక్తి ప్రదానానికి ఆటవెలదులు ఆటపట్టు. సమాజాన్ని అధ్యయనం చేసే శక్తి వుంటే, హితము, సన్నిహితము, సర్వ సమ్మతము అయిన వాఙ్మయము పురుడుపోసుకుంటుంది. పాండిత్యం కంటే భావ ప్రకటన ప్రధానోద్దేశ్యం అయినపుడు పలుకు బడి పరవళ్లు తొక్కుతుంది. అందునా యాభైఆరు అక్షరాలలో మహా కావ్యాలే అందంగా, అలవోకగా, ఆంధ్రములో అమరినాయి. వేమనకు ప్రధమ వందనము. ఆపై ఎందరో... మళ్ళీ ఇన్నాళ్లకు సుంకు బాలచంద్ర మదిలో మెదలిన నిత్య నూతన తలపులు, తలుపులు తెరుచుకొని ప్రపంచ వేదికమీద ఠీవిగా పాటలై పల్లవిస్తున్నాయి.

దేవుడు, బాలుడు, దాసుడు ముగ్గురు ఒక్కటై పాడిన ఈ భావ ప్రవాహం అనేక మానసిక, భౌద్ధిక క్షేత్రాలను సుసంపన్నం చేస్తాయి. మంద్రంగా ప్రవహిస్తున్న ఈ భావనదీమలో ప్రతి కణువు శక్తివంతమైనదే. దేనికదే ఆపాత మధురం! అంతేకాదు ఆలోచనామృతం, చేతికందిన చెఱుకుగడ! ఎక్కడ విరిచినా తీయదనమే. అరచేతి అమలకం! వ్యాఖ్యానం అవసరంలేని సాంఖ్యముద్ర! ఆంగ్లములో ఆడిన దొరసాని. ఆంధ్రములో పాడిన కిన్నెరసాని. సోదరుడు బాలకు సర్వధా శుభం!



ఆశీ:

**వి.ఎస్.ఆర్. మూర్తి**
ఆధ్యాత్మిక శాస్త్రవేత్త
హైదరాబాద్

## అభయ ఆదర్శాలు

చచ్చిన తరవాత బ్రతికేది కొందరే ఈ లోకంలో. బ్రతికున్నప్పుడు చేసిన మంచి పనులు మాత్రమే మనము పోయిన తరువాత మనుషుల మనస్సుల్లో నిలచి పోయేలా చేస్తాయని ప్రగఢంగా నమ్ముతాను. ఆ నమ్మకంతో స్థాపించింది అభయ ఫౌండేషన్. అభయకు ఆదర్శాలే ఫౌండేషన్‌గా నిలచాయి.

పుష్కర కాలం నుండి దేశ వ్యాప్తంగా సేవల నిమిత్తమై, సాధన నిమిత్తమై తిరిగే అదృష్టము కలిగింది. వెళ్లిన ప్రతి చోటా నా కెమెరాలో మంచి జీవమున్న చిత్రాలు బంధించడం పరి పాటి. అలా తీసిన చిత్రాలను అందరికి చూపించాలని అందరూ అనుకుంటారు. నేనేమో చిత్రాలకు, నాకు తరసపడిన, నేను నేర్చుకున్న మంచి జీవన పాఠాలను జోడించి ప్రతి ఆదివారం విశేష దినములలో గత 5 సంవత్సరాలుగా వేలాది మంది హితులతో పంచుకునే వాడిని. వాటికి 'ఆదివారం ఆలోచనలు' అని నామ కరణం చేసాను.

నా జీవనానికి.. జీవితానికి.. జీతానికి... సంజీవనం భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారు. వారి ప్రేరణాత్మక జీవితమే నాకు దిశ దశ చూపించింది. అభయదివ్య అభయం బాబా వారే సుమా.

అభయ ఫౌండేషన్ నవమ వార్షికోత్సవం జరుగుతున్న సందర్భంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి రామానుజ చిన్నజీయర్ స్వామి వారి దివ్య సన్నిధిలో సేవోత్సవ సమాహారం చూసి ఆత్మీయులు శ్రీ అంబాదాసు గారు ఆశువుగా పంచ రత్నాలు వ్రాసి సభలో పంచుకున్నారు. చాలా సంతోషం అయింది అందరికి.

కోరిక బ్రతికించు కొన్నాళ్ళు కొన్నేళ్ళు ఆశ బ్రతికించు నీ యుండు దాకా॥
ఆశయమొక్కటే అమరత్వ మిచేది। భువన విజయ సాంద్ర శ్రీ బాల చంద్ర॥

అని మొదటి ఆట వెలది పద్యము వారి హృదయ భావన గంగా ఝురిగా మారి వచ్చింది. అయ్యా ఆ మకుటం (చివరి వరుస) చాలా గొప్ప వాణ్ణి నేను అన్నట్లు వుంది. నేను ఇంకా విని నేర్చుకోవాల్సింది చాలానే వుంది. సాధన చేయాలి సాయుజ్యం పొందాలంటే. ఇలా వ్రాసి నన్ను అనవసరంగా గొప్పోణ్ణి చేయొద్దు అని అర్థించాను. అప్పుడు వారు దయతో చివరి వరుసను 'వినుర బాలచంద్ర వినయ సాంద్ర" అని మార్చారు. అలా శ్రీ జీయర్ స్వామి వారి మంగళా శాసనములతో మొదలెట్టిన పద్య ప్రవాహం శ్రీ అంబాదాసు గారితో వందల ఆట వెలది పద్యాలు వ్రాయించింది. అందులో ఆదివారం ఆలోచనల ని వారు ప్రమాణముగా తీసుకుని వ్రాయడం మొదలెట్టారు. అందులోనూ వెతికి సమాజానికి ఉపయోగకరమైన

108 చక్కటి భావనలను - పద్యాలతో జత చేసి అందించాలన్న సంకల్పమునకు రూపమే మీ చేతులలో ఈ పుస్తకం. ఇవి నిజంగా మన జీవితాలకు అఆ (అభయ ఆదర్శాలు)లే.

ఈ శతక పుస్తకము, అభయ ఫౌండేషన్ - అభయ పుష్కరోత్సవము సందర్భంగా హైదరాబాద్‌లో, 20 జనవరి 2019 నాడు, శ్రీశ్రీ రవి శంకర్ గురుదేవుల దివ్య కర కమలముల చేత అవిష్కరించబచడింది.

అందుకే అన్నాము... ఈ పుస్తకమునకు "ప్రేరణ దేవుడు - ధారణ బాలుడు - పూరణ దాసుడు" అని. అందిరికి ఈ పుస్తకం నిత్య జీవితములో ఉపయోగపడే నిత్య సత్యాలను అందిస్తుందని నమ్ముతాను.

శ్రీ అంబాదాసు గారు చూడ్డానికి నిమిత్త మాత్రునిగా కనిపించినా.. కనిపించకుండా వుండే వారి హృదయం మాత్రం బహుసున్నితమైన పవిత్రమైన భావనలకు ఆలవాలమైంది. మాతృ సామానులు నాకు విలువలు నేర్పిన బలవికాస్ గురువు, శ్రీమతి నాగ జ్యోతి ఆశీర్వదించారు, గురు తుల్యులు డా॥ కామరాజు సుగుణ రత్నాకర్ గారు మరియు డా॥ విఎస్ఆర్ మూర్తి గారు తమ విలువైన అభిప్రాయ రత్నాలను జోడించి ఈ పుస్తకమును పూర్తి చేశారు. వీరందరికి శిరము వంచి అభివాదము చేస్తున్నాను. ఇక

మనము ఈ భావనలను అఖండ జ్యోతులుగా చేసి కనిపెంచిన వారికి... కట్టుకున్న వారికి... కన్న వారికి... చుట్టూ వున్న వారికి మంచి చేస్తూ ముందడుగు వేద్దాము.

ఈ పుస్తకం అనతి కాలంలోనే అత్యంత సుందరంగా తీర్చిదిద్దిన శ్రీ ప్రశాంత్‌రెడ్డి (శ్రీ సాయి కేశవ గ్రాఫిక్స్) మరియు శ్రీ నవీన్ కుమార్ గౌడ్ గార్లకు హృత్‌పూర్వక ధన్యవాదాలు. ఈ పుస్తకం ముఖచిత్రములను కూర్చిన ఆత్మీయుడు శ్రీ రాజశేఖర రెడ్డి గారికి ధన్యవాదములు.

మీరు పుస్తకం చదివిన తరువాత.. స్పందన తెలియ జేయడం మరవద్దు...




ప్రేమానురాగములతో

**బాలచంద్ర సుంకు**

వ్యవస్థాపకుడు, అభయ ఫౌండేషన్, హైదరాబాద్

abhaya@abhayafoundation.org; balachandra70@yahoo.com

www.abhayafoundation.org


## సేవాంకితునికి భావాంకితము

ఆ.వె॥ మాగినట్టి బొగ్గు మణుల వజ్రంబౌను। మంచి గుణము సహిత మటులె చెలగు॥
గుర్తు బట్ట మనుచు గురు తుల్యులందరిన్। వేడు చుంటి నాట వెలదితోడ॥

మహాత్ములు గుర్తించిన ఆవజ్రమే అవిశ్రాంత సేవా సాంద్రుడైన శ్రీబాలచంద్రడు సుంకు! ఈ పుట్టు వజ్రపు స్పర్శతో రత్నాలుగా మారిన వేల రాళ్ళలో నేనూ ఒక రాయిని, పరిణితి చెందిన ఈ మానవత్వ పరిచయము నన్ను దాతను చేయాలని వచ్చిందనుకున్నానే గాని! సుమారు 6 సంవత్సరముల కాలము పడుతుంది నాకు జ్ఞానము వర్ధిల్లడానికని గుర్తించలేని మూఢుడనయ్యాను. ఏమైతే నేని భగవంతుడు నాకు ఆయురారోగ్యాలు స్థిరముగా యున్నప్పుడే అతని సేవా తత్పరతను శ్లాఘించే అవకాశము ఇచ్చిన దైవానికి ధన్య వాదాలర్పిస్తున్నాను

జన్మ సంస్కారము వల్ల స్వల్ప సాహిత్య సౌరభ తత్వం అంటినది! దానికి చదువు జెప్పిన నాగురువుల ఆశీర్వచనాలు! నాతల్లితండ్రుల పుణ్యము తోడై ఈ ధర్మాన్వేషకుని ఆలోచనలను అక్షర మాలలతో

సమ్మానించు భాగ్యము లభించినది! పొగడ్తలను నిర్ద్వందగా నిరాకరించే ఈ సర్వసంఘ సుఖ పరిత్యాగి యొక్క తత్వవర్ణననే  చేయుచుంటిని గాని, పొగిడే అల్పుడిని గాను! నాసాహిత్య ప్రక్రియలలోని మొదటి కృతిని ఈ నిర్గుణునికి అంకితమిచ్చే అవకాశం కలుగడము కేవలము భగవత్ సంకల్పమే!..

1. **ఓ నిరాడంబర నిర్గుణా!**
   స్తుతిగాదు మనసు సొరగైన మాటల  పాడుచుంటి నోట ప్రజల పాట
   హీనగుణుల బొగడు ఇంగితుండను గాను   వినర బాలచంద్ర వినయసాంద్ర

2. **ఓ సేవా దురంధరా!**
   పాడి యావు వీవు ఫలవృక్షమే నీవు   పారు నదివి నీవు పైరువీవు
   చైత్రపు గొడుగీవు చలిమంచు తొడుగీవు  ఆకలి మెతుకీవు ఆయువీవు

3. **ఓ మధుర మంజుల భాషణా!**
   వాక్భూషణం బీవు వసతి కల్పన నీవు।  కాల్పనికుని వీవు కరకము నీవు
   స్వేద ఫలము నీవు చెంతున్న బలమీవు। దిక్కుజూపినట్టి దినము నీవు

4. ఎవరి ప్రేరణమున కేరు బారిన రీతి కవన మాగకుండ కదము త్రొక్కె
   నట్టి బాలచంద్రు కాదర్శమూర్తి కంకిత మ్ముజేసితాదికృతిని

5. అంకితమిచ్చుచుంటిని। సహాయ గుణాఢ్యుని కార్తత్రాణికిన్
   ఇంకితమందు భేదమొదలిష్ట మపార మమత్వ కాంక్ష
   నీవింకితరమ్ము గోరక మహీవలయాగ్ర వదాన్యులందునే
   వంకిడజాలనట్టి బుదవందిత కావ్య వధూటి గొమ్మికన్




"పూరణ"
బుధజన విధేయుడు...
**మహేశ్వరం అంబాదాసు**
హైదరాబాద్. 9542984989





1\. ఆ.వె॥ శ్రీహరి హర బ్రహ్మ శ్రీ ముఖోత్ప్రేరితం।
బాలచంద్రు నెఱపు భవ్య సేవ ॥
ఆటవెలది జెప్ప అంబదాసనసాగే।
వినుర బాల చంద్ర వినియ సాంద్ర ॥


**భావం :** త్రిమూర్తుల దివ్య ప్రేరణతో బాలచంద్రుడు చేయుచున్న భవ్య సేవ ఆటవెలదియను చందస్సు చెప్పుచుండగా అంబాదాసు అను చున్నాడు.







2. ఆ.వె॥ సాగవోయి నదిగ చావుండ దెప్పుడు।
స్వార్థమరయ కుండ సాయపడుచు॥
కొనకనిచ్చు వాణ్ణి కొనదెందు మృత్యువు।
వినుర బాలచంద్ర వినయసాంద్ర॥

**భావం:** నిస్వార్థంగా నీ సహాయం లోకానికి పంచినప్పుడు సజీవ నదిలా నీవు చిరంజీవివై వుంటావు.




3. ఆ.వె॥ విలువలు నడిపించు విజయ పథము పైన।
యాత్ర జాతి కొరకు యతిగ జేతు ॥
చివరి శ్వాస వరకు సేవింతు నార్తులను।
వినుర బాలచంద్ర వినయసాంద్ర ॥


**భావం :** సర్వసంఘ పరిత్యాగినై నిరాశ్రయులకు, దుఖితులకు సేవ జేయు వాని ప్రయాణమును నిరాటంకముగా సాగును.






4. ఆ.వె॥ బలము యువతదేర భారతావనికెల్ల।
ఎల్లభూమికిడగ నెంచుశక్తి ॥
యుక్తి నిచ్చి మనము యువతను మార్చాలి।
వినురబాలచంద్ర వినయసాంద్ర ॥

భావం: యువతయే భారతమునకు బలము, భారత దేశము విశ్వమునకు శక్తి. యుక్తితో శక్తినిచ్చే యువతను మార్చిన ప్రపంచగతి మారుతుంది.






5. ఆ.వె॥ ఆత్మశుద్ధి జేయు నపర భాగీరదయి।
సేవ మనిషిలోని చెడునుకడుగ॥
తాండవించు ప్రేమ తారతమ్యమువీడి।
వినురబాలచంద్ర వినయసాంద్ర॥

**భావం:** ఉపకార గుణము, దీనులపై ప్రేమ, సేవా భావము మనస్సును గంగానదిలా శుద్ధి పరుస్తుంది. తనపరభావనను వీడ జేస్తుంది.






6. ఆ.వె॥ చింతలేని బ్రతుకు చివికి చావనిమేను।
బంధ నాలు తెగగ బడయు మార్గ॥
మిచ్చి తేర్చుమయ్య ఇహపరంబుల ముక్తి।
వినుర బాలచంద్ర వినయసాంద్ర॥


**భావం:** ఓ దేవా! అవాంతరాలు అవమానములు ఆకలి దప్పులు లేని భూ జీవనమును, మరణ సమయములో రోగ పీడితమవని శరీరమును, చావు తర్వాత నీ సన్నిధి ఇవ్వుమయ్యా అని వేడుతున్నాను.






7. ఆ.వె॥ పథ్రమ గురువు తల్లి ప్రకృతా తర్వాత ।
బ్రతుకనేర్పు తల్లి బాధ్యతంది ॥
పక్షపాత మిడక ఫలమెల్లరకు బంచు ।
వినుర బాలచంద్ర వినయసాంద్ర ॥


**భావం:** బ్రతుకు నిచ్చేది కన్నతల్లియైతే! బ్రతికించేది ప్రకృతి. అమ్మకు స్వార్థముంటుంది గాని అమ్మలాంటి ప్రకృతి నిస్వార్థమైనది, పక్షపాతము లేనిది.






8. ఆ.వె॥ నిరుపయోగమైన నిస్తుషితము నైన।
దేదిలేదు సృష్టి నెరుగ గలుగ ॥
వాడగల్గి నోడె వాడేను కుశలుడై।
వినుర బాలచంద్ర వినయసాంద్ర ॥


**భావం :** సృష్టిలో నిరుపయోగమైనది నిష్ఫలమైనది ఏది లేదు. వాడెడి నేర్పున్నవానికి అంతా అన్నమయమే.






9\. ఆ.వె.॥ విశ్రమించనట్టి విధులెల్ల నదులైన ।
లోయనొప్పు తలపులుచితమైన ॥
నింగి నంట గలదు నీకీర్తి శిఖరమ్ము ।
వినుర బాలచంద్ర వియసాంద్ర ॥

**భావం :** అగాధ మంతైన ఆలోచనలు, ఆగక పారేనది లాంటి పరిశ్రమ నీదైతే! నీ కీర్తి ఎత్తైన కొండ శిఖరంలా అందరికి కనపడి తెలుస్తుంది.






10. ఆ.వె॥ ఘర్షణనందు నదిని గర్వంబు నధిపతిన్ ।
తరువులోన సేవ తల్లి ప్రేమ ॥
నెంచి పంచుకొమ్మి కెనలేని సంబరం ।
వినుర బాలచంద్ర వినయసాంద్ర ॥

**భావం:** గమ్యము చేరుటలో నదితీవ్రతను, ధీరత్యములో రాజును, చెట్టులోని త్యాగమును, తల్లిలోని ప్రేమను, ఆదర్శంగా తీసుకొన్నవాని జీవితం బ్రహ్మోత్సవమే.






11. ఆ.వె॥ బాధ దీర్చ మనుచు భగవంతు ।
గోరకు తోడుదీసుకెళ్ళు తొలుగజేయ ॥
అద్వైత మణ చేను రన్ని క్లేశమ్ములన్ ।
వినుర బాలచంద్ర వినయసాంద్ర ॥

**భావం :** బాధలు తీర్చమని భగవంతున్ని కోరకు, భక్తితో భగవంతున్ని తోడుతీసుకుని పోరాడి బాధలను జయించు, జీవుడు దేవుడు ఒక్కటైతే జయం తధ్యం.






12. ఆ.వె॥ చెంత నున్న విధిని సేవనందుకొనుక ।
నంత దూర మడవి కరుగుటేల ॥
కాంచ నెంచ తుడుచు కన్నీట కనిపించు ।
వినుర బాలచంద్ర వినయసాంద్ర ॥

**భావం:** బాధితుల రూపంలో భగవంతుణ్ణి చూడ గల్గితే, ఆభయరాణ్యాలలో వెదుకుటకు వెళ్ళడము కేవలం కాలక్షేపమే అవుతుంది. ఏ ఒక్కని దు:ఖాన్ని తొలగించినా నీకు దైవ సాక్షాత్కారం తప్పక జరుగుతుంది.






13. ఆ.వె॥ స్ఫూరి నొంది నారి పూర్ణశక్తిగ మారి।
ప్రేరణౌను పుడమి పేర్మినొంద॥
అబల సబలయవ్వు నాత్మ విశ్వాసాన।
వినుర బాలచంద్ర వినయసాంద్ర॥

**భావం:** స్త్రీలోని శక్తిని ప్రేరేపించినచో అత్యంత స్ఫూర్తి దాయకమైన అద్భుత కార్యాలు ప్రపంచములో ఆవిష్కరింపబడుతాయి.






14. ఆ.వె॥ మానవుడుపకరణ మహనీయ సంపద ।
మూల్య మెంచలేని ముఖ్య సిరిర ॥
వాడితేని ప్రేమ వనరౌను జగతికి ।
వినుర బాలచంద్ర వినయసాంద్ర ॥

**భావం:** ఈ లోకంలో మానవుడే మహా సంపద, అట్టి సంపదకు ప్రేమను పెట్టుబడిగా పెట్టి ఉపయోగించుకోగలితే భూమే స్వర్గమౌతుంది.



**Parents: Pay Rents (Love & care) to Father & Mother, for the life time home (body) granted by them**



15. ఆ.వె॥ బ్రతుకు నిచ్చినోళ్ల బ్రతికించ నోరి దో ।
బ్రతుకు బ్రతుకె చూడ పశులు మేలు ॥
నిస్సహాయులైన నింపవే కన్నీరు ।
వినుర బాలచంద్ర వినయ సాంద్ర ॥

**భావం :** కన్నవాళ్ళను కనికరించని వారి జన్మ కూడ ఓ జన్మనేనా? వాళ్ళకన్నా పశువులే నయము! చేతలుడిగిన పశువులు కూడా కన్నీళ్ళు పెట్టుకుంటాయి.






16. ఆ.వె॥ తలపు పలుకు పనిలో తామసమ్మును తెంపు।
మారగలవు మంచి మనిషి వోలె ॥
అహము దెంప గొందువాత్మ స్వరూపమ్ము।
వినుర బాలచంద్ర వినయసాంద్ర ॥

**భావం:** మనస్సు, మాట, పనిలో మూఢత్వమును కత్తిరించిన ఎడల జ్ఞానివౌతావు, అహంకారాన్ని తెంపితే ఆ భగవంతునివే అవుతావు.






17. ఆ.వె॥ అంతులేని బాధ లాకాశమై యొప్పు।
చూడ నన్నుగూడి స్రుక్కినోళ్ల ॥
రండి చేయిగలిపి రాణించ సేవలన్।
వినుర బాలచంద్ర వినయసాంద్ర ॥

**భావం:** ఆర్తుల అపరిమితమైన వేదన నాకు ఆకాశమంతగా తోచుచున్నది. రండి మిత్రులార చేయికలిపితే సేవ చేద్దాము.






18\. ఆ.వె॥ జీవితమ్ము జీవి జీత మంకిత మిచ్చి।
జన్మ సార్థకతకు జేయు తపము మెచ్చి॥
ప్రోత్సహించి మేల్జేయ వేడుదున్।
వినుర బాలచంద్ర వినయసాంద్ర॥

**భావం :** జీవితాన్ని, జీవమును, జీతాన్ని సేవకంకితము జేసి జన్మ సార్థకము చేసుకోవాలని చేసే నా తపనను తప్పస్సుగా తలచి నన్నాశీర్వదించాలని ప్రపంచాన్నిప్రార్థిస్తున్నాను.




19 ఆ.వె॥ గోచరింపనీయి గొప్పగుణము నెపుడు।
దరినిజేరనీకు ధనుజ వృత్తి॥
నిర్ణయించు నదియె నీస్థాయి సాంద్రతన్।
వినుర బాలచంద్ర వినయసాంద్ర॥

భావం : ఓ మనిషి! నీ మనోజ్ఞ రూపావయములను మాత్రమే చూపుము, నీ మంచి చేష్టనే ఆదర్శముగానిమ్ము రాక్షస ప్రవృత్తిని దగ్గరకు రానీయకుము. అప్పుడే నీస్థాయిని ఈసమాజము గుర్తిస్తుంది.



20. ఆ.వె॥ పోటీ నోడి పోయిన పొగిలేడ్వబోకురా।
గేలినోర్వలేక గెలవ లేవు॥
నమ్ము నిన్ను నీవే నవ్వి నోళ్లేడ్తురు।
వినుర బాల చంద్ర వినయ సాంద్ర॥

భావం : ఓటమిలో ధైర్యాన్ని కోల్పోతే అనుయాయులు నవ్వి నీ ఆత్మ విశ్వాసాన్ని చంపేస్తారు. పరుల ప్రోత్సాహం కన్న నీ ఆత్మ విశ్వాసమే నిన్నుగెలిపిస్తుంది.






21. ఆ.వె॥ తెల్లని మనసుండి తెలియనూహల।
దెలిసి బాధ్యతుత్సుకతన బరిన గెల్చి॥
రాజభక్తులయ్యి రాణించు సేవకుల్।
యామికులను దునుము యముని సములు॥

ఆ.వె॥ పగలు రాత్రి యన్న పరిదుల చేరిపేసి।
సాగు యంత్ర సములు సలుపవిధుల॥
రక్షకభటులయ్యి రాణింతులెల్లెడన్।
వినుర బాలచంద్ర వినియసాంద్ర॥


**భావం :** పరిశుద్ధమైన మనస్సు పరిశోధనల్లో నిజమయ్యెడి కాల్పినిక యుక్తి, నేరస్థులను గెల్చే నిర్భయత్వము, రాజ భక్తి, యంత్రల్లా పగలు రాత్రి యనక పనిలో నిమగ్నమయ్యే ఓర్పు వున్న వారు రక్షక భటులగా ఎచ్చటైనా రాణిస్తారు.






22. ఆ.వె॥ దాతలోని ప్రేమ దాగిక్షమితుని జేయు ।
పొందినోరు మరచిపోదురెప్పుడు ॥
పాలు మరిచి నట్టి పశువులవుదురు తెలియ ।
వినుర బాలచంద్ర వినయసాంద్ర ॥


**భావం :** దాతృత్త్వపు ప్రేమ క్షమాగుణాన్ని పెంచుతుంది. స్వార్థపరులు పొందిన సహాయాన్ని కూడా మరిచిపోతారు. పశుసమానులౌతారు.






23. ఆ.వె॥ నిష్ఠ నాచరించు నిజధార్మికాచార ।
మడుగులేయుచున్న ననుసరించు ॥
ఆ విచారధార ఆత్మజ్ఞానంబిడున్ ।
వినుర బాలచంద్ర వినయసాంద్ర ॥

భావం : సదాచారులను అనుసించినచో, నీలోకూడ ఆనిర్మల తత్వం ప్రతిష్టించ బడుతుంది.






24. ఆ.వె॥ ఎన్నొ పనులు గలవిటెరిగి చేయబూన ।
శుద్ధి పరచ నాత్మ సుంతప్రేమ ॥
అవుదు సాధనమ్ము ననుసరించిన నన్ను ।
వినర బాలచంద్ర వినయసాంద్ర ॥

**భావం:** జన్మధన్యము చేసుకోవడానికి జీవన గమనంలో ఎన్నో పనులు సిద్ధముగా యున్నది. మీరు రవ్వంత ప్రేమ పంచనేర్చండి చాలు, నేను మీ సాధనమై సహకరిస్తారను.




25. ఆ.వె॥ ప్రీతి గొల్పు పల్కు పేర్మికర్మల గెల్పు ।
మిత్ర బాంధవ్యాన్ని మిగుల జేయు ॥
మెచ్చు లోకమెల్ల మేలెంచు దైవమ్ము ।
వినుర బాలచంద్ర వినయసాంద్ర ॥

**భావం:** పరస్పరము ప్రియమైన మాటలతో మురియుచు, ప్రతి పనిలోను కలిసి శ్రమించి, ఫలితాలను పొందుతు జీవితాలను గెలుస్తున్న మిత్ర బంధాన్ని లోకులు ప్రశంసిస్తారు దేవుడు మేలెంచుతాడు.





26. ఆ.వె॥ నీతి చెప్పమన్న నిలిచేరు నూర్గురు ।
అలకించమన్న నాగడొకడు ॥
వినుట నేర్వనోడు వీధిలో పశువేరా ।
వినుర బాల చంద్ర వినయ సాంద్ర ॥

**భావం :** పరులకు నీతులు చెప్పమంటే ప్రతివాడు సిద్ధ పడుతాడు, వినమంటే మాత్రము ఒక్కడూ ముందుకు రాడు. విననేర్వనివాడు ఎన్నడూ జ్ఞానికాడు.




27. ఆ.వె॥ తటి తరంగినైన తరణి యైననుగాని।
తామరాకుపైన బిందువయ్యి ॥
నిలుచు నీరుచెప్పు నీకర్మ ఫలమెంతో।
వినుర బాలచంద్ర వినయసాంద్ర ॥


**భావం :** వాగులు, నదులు, సముద్రాలుగా కనిపించే నీరు సకల జీవులకు అన్నదాతయైనా ఒక చిన్న తామరాకుపై చుక్కలా నిరాడంబరముగా కనిపిస్తుంది. ప్రపంచానికి తానెంత నిమిత్తమాత్రమో తెలిపి తన నిష్కామ కర్మ ఫలం దేవునికి అర్పిస్తుంది.






28. ఆ.వె॥ తగల సూర్యరశ్మి తలపాగ నొదిలేట్టు।
తలపు నహము నొదులు తనర విధిని ॥
వదలకుండ పొంద వశముగా దెవరికి ।
వినుర బాలచంద్ర వినయసాంద్ర ॥

**భావం :** తలపై ఎండగాయాలంటె తలపాగ తీసి వేసినట్లు, మనస్సులో దైవానికి చోటివ్వాలంటే అంతరంగములోని అహంకారాన్ని తీసివేయాలి.






29. ఆ.వె॥ లక్ష మెంచవోయి లక్ష కోరికలున్న।
కక్ష మూర నట్టి కర్మజేసి ॥
శివుని నంది గాంచు చిద్విలాసము రీతి।
వినుర బాల చంద్ర వినయసాంద్ర ॥

**భావం :** అనంతమైన ఆలోచనలలో ఎంచుకున్న లక్ష్యము, శివునిపై నందీశ్వరుడు సారించే చూపులా వుండాలి, ఈలక్షణమే విజయానికి మార్గము.




30. ఆ.వె॥ తల్లి చెల్లి భార్య తగనెన్నొ రూపుల।
విమల విధుల జాతి విలువబెంచి ॥
అతివలందుకొందు రవకాశములనెన్నొ।
వినుర బాలచంద్ర వినయసాంద్ర ॥

భావం : మానవ బంధాలను పరిపుష్టము చేసేస్త్రీ అన్నిరంగాలలో రాణిస్తుంది! దేశానికే గర్వ కారణమవుతుంది.






31\. ఆ.వె॥ నీడ నిచ్చి మేము నిన్ను గాచితి మంటు ।
కొమ్మలాకు లెల్ల కొలుపు జెప్ప ॥
మానులవుదు రేడ్వ మహి తల్లితండ్రులు ।
వినుర బాలచంద్ర వినయసాంద్ర ॥

**భావం:** చెట్టుపైన కొమ్మలు రెమ్మలు ఆకులు తమ వల్లనే మాను ఎండవానల నుంచి రక్షించబడు చున్నదని అను కున్నట్లు గానే సంతానము కూడ తమ తల్లిదండ్రులను రక్షిస్తున్నామను కుంటుంటారు.




32. ఆ.వె॥ ఎక్కవోయి శిఖర మెంచుకున్న త్రోవ।
నెక్కినట్టి మార్గ మెరుక నుంచు ॥
శిఖర మెవనికైన చిరుకాల చిరునామె।
వినుర బాల చంద్ర వినయ సాంద్ర ॥

**భావం :** శిఖరము చేరిన వారేవ్వరూ చిరకాలము అచ్చటనే యుండలేరు. ఎందుకంటే ఆచోటు పరిమితము, పోటీ అపరిమితము అందుకే ఎక్కేముందు. ఎక్కించిన మార్గాన్ని గుర్తుంచుకో దిగడము సులువౌతుంది.




33. ఆ.వె॥ జీవితాని కొక్క జిజ్ఞాస యుండాలి।
ప్రముఖ పాత్రనొప్పు పథము వెదుక ॥
పరమపదమునొంది బ్రతుకాలి నిత్యమై।
వినుర బాలచంద్ర వినయసాంద్ర ॥

**భావం:** ప్రతి వ్యక్తి జీవితంలో ఒక మంచి వ్యక్తి వుంటే గొప్పవానిగా బ్రతకాలనే కుతూహలం ఉదయిస్తుంది. అదియే వానిని మంచి దారిలో నడుపుతుంది. అదియే పదుగురికి దారి చూపుతుంది.




34. ఆ.వె॥ పసిడి తళుకు లెల్ల పసివారి నవ్వులై।
నేటికిడిరి మెఋపు నెనరుపూసి ॥
అనుదినమిల మెఋపు నలకాలి మిలమిల।
వినుర బాలచంద్ర వినయసాంద్ర ॥


**భావం :** పసివారి చిరునవ్వులు ప్రతి ఉదయం రోజుకు తళుకులద్దుతాయి. ప్రతి ఉదయాన్ని శుభోదయం చేస్తాయి.






35. ఆ.వె॥ సంద్ర మడుగుజూడ సాగించు యానము ।
చదువనంత కాల సదృశంబు ॥
నిత్య ఛాత్రులేర నిధనమ్ము వరకైన ।
వినుర బాలచంద్ర వినయసాంద్ర ॥

**భావం :** చదువు అనేది సముద్రపు అడుగుకు చేరే ప్రయాణము లాంటిది. కాలములా అనంతమైనది, అంతు తెలియని ప్రయత్నంలో ప్రతివాడు నిత్య విద్యార్థియే!






36. ఆ.వె॥ పాపములను గడుగ ప్రతి కర్మ తోడవ్వు।
నదను నిచ్చి జేయు నాత్మశుద్ధి ॥
పూనుకొనుడు విధిగ పుణ్యకర్మాలకై ।
వినుర బాలచంద్ర వినయసాంద్ర ॥

**భావం :** ప్రతి చిన్న కర్మగూడ పాపములను కడిగే పనిముట్ట వుతుంది. అయితే అట్టి కర్మ విధిగా పుణ్యకర్మ అయివుండాలి.






37. ఆ.వె॥ సద్గుణమ్ము నొక్క సాధన చేసేమో।
నిష్కళంక వర్గ నిలయమౌదు ॥
మెల్ల లోక మప్పుడెంచు మంచికి సాటి।
వినుర బాలచంద్ర వినయసాంద్ర ॥


**భావం :** ఏదేని ఒక్క సద్గుణాని సాధన చేసినచో గుణవంతుల సమూహాములో చోటు దక్కుతుంది! ఆ కారణాన నీవు సద్గుణ సంపన్నునివవుతావు.






38. ఆ.వె॥ నాశనమ్ము జేతునను నకారపు కాంక్ష।
కాల్చినంత నీవు కాంతులీని ॥
మెఱుతు వోయి వన్నె మేలిమి స్వర్ణమై।
వినుర బాలచంద్ర వినయసాంద్ర ॥

**భావం :** ధర్మవ్యతిరేక లక్షణాన్ని దహించి వేసినచో, ఆ మంటల వెలుగులో నీవు మేలిమి బంగారమై మెరుస్తావు.






**39. ఆ.వె॥** ఆత్మజ్ఞామెఋగ నతుల విజ్ఞానంబు।
నసుర బుద్ధి బుట్టగణచివేయ॥
పుశువుకు పనినేర్పి పరమాత్ముడాయెరా।
మనిషి గొప్ప తనము మహినచాట॥

పుట్టె రాముడెల్ల పుడమికాదర్శమై।
మానవ బంధాల మాయనీక॥
సంఘమిత్రులయ్యి సాగించ సేవలన్।
వినుర బాలంద్ర వినయసాంద్ర॥

**భావం :** ఆత్మజ్ఞానియైన రాముడు ఆమోఘ విజ్ఞాన సంపన్నుడైన రావణున్ని అజ్ఞానులైన వానర మూకచే సంహరించడమే రామాయణసారం అహంకారముతో తన కుటుంబాన్ని రావణుడు చంపుకున్నాడు, ఆత్మ సంస్కారముచే రాముడు మానవ బంధాలకు పునాది వేసి ఆదర్శ పురుషుడైనాడు.




40.ఆ.వె॥ జీవిత మిటుకైన జీవన మిల్లవును।
రెంట దేవుడుండు రెట్టిమాయ ॥
ఎచట దైవమున్న నెరవవ్వు నట మంచి।
వినుర బాలచంద్ర వినయసాంద్ర ॥


**భావం :** జీవము ఇటుకైతే జీవనము ఇల్లవుతుంది. ఇటుక దైవమే, ఇల్లూ దైవమే! ఇటుకలోని దైవం నిర్మాణానికి సహకరిస్తే, ఇల్లుగా మారిన దైవం నివసించడానికి దయజూపుతుంది. సహజదైవశక్తి మనిషి శ్రమతో ద్విగుణీకృతమౌతుంది. మంచిని ప్రతిష్ఠిస్తుంది.






41. ఆ.వె॥ సకల సంపదున్న సత్యమ్ము ప్రకృతి ।
పోషణెంచి కొంత పొందనిచ్చు ॥
రక్షణీయు తనకు రక్షణవు భవితకు ।
వినుర బాలచంద్ర వినయసాంద్ర ॥

**భావం:** సకల జీవరాశిని పోషించే శక్తియున్న ప్రకృతిని రక్షించుకొంటేనే భవిష్యత్తును భద్రపరచగలము.






42. ఆ.వె॥ నీవు చేయుపనులు నిర్విఘ్నముగ సాగ।
దైవ పక్షమున్న దారిజూపు॥
ఎండవంటి కీడులెడబాపు గొడుగులా।
వినుర బాలచంద్ర వినయసాంద్ర॥

**భావం :** ఎల్లప్పుడు నీవు చేయు కర్మలు భగవంతుని పక్షంగా సాగినప్పుడు ఎండకు పట్టిన గొడుగులా ఆపదలకు కాపుకాచి దేవుడు గెలిపిస్తాడు.






43. ఆ.వె॥ దినమునిచ్చిన తల్లి కేదినమునిత్తుము ।
దివికి భువికి జన్మదినము గాక ॥
సృష్టి కష్ట సుఖము చోపెడద్దమ్మమ్మ ।
వినుర బాలచంద్ర వినయసాంద్ర ॥

**భావం :** అమ్మ కనిపెంచేదే గాదు కష్టసుఖాలు కనిపించే అద్ధం! భూదేవి తుల్యమైనది! తల్లితనమునకు చావు పుట్టుకలు లేవు. అట్టి తల్లికోరోజును ఎట్లా నిర్ధారించ గలము.







44. ఆ.వె॥ తెలుపు నవ్వు మనసు తెలుపెంతయొ నీది।
బ్రతికి బ్రతుకనిచ్చు భావనెంతో॥
అలరుమోము ప్రేమకాదర్శ మయ్యేను।
వినుర బాలచంద్ర వినయసాంద్ర॥

భావం: నిర్మలమైన మనస్సును నీనవ్వే తెలుపుతుంది. ఆనందమయమైన నీ ముఖమే పరులకు ఉపకారము చేయగల ప్రసన్నతను చాటుతుంది!




45. ఆ.వె॥ పంచవోయి ప్రేమ పరమాత్ము కొకనికే ।
జీవనమ్ము సాగ సేవజేసి ॥
మంచికొఱకె బ్రతుకు మరణించవేనాడు ।
వినుర బాలచంద్ర వినయసాంద్ర ॥

**భావం :** సేవయే పరమాత్మునికి నరుని చేదోడు, అది ప్రేమవల్లనే సాధ్యము, అట్టి ప్రేమ నీలో మంచిపెంచి నిన్ను అమరుణ్ణి చేస్తుంది.




46. ఆ.వె॥ మనసు కొలనులోకి మాటల రాళ్లేయ ।
తలపులలలు బుట్టి తడిమెనెడద ॥
చెప్పె నాత్మ వినగ చెడు వీడి బ్రతుకంచు ।
వినుర బాలచంద్ర వినయసాంద్ర ॥

భావం : నలుగురు చెప్పిన మంచి చెడ్డలు మనస్సులో మార్మోగినప్పుడు, మంచి చెడుల తేడా తెలిసిన అట్టి మనస్సు నిర్మలమౌతుంది!






47. ఆ.వె॥ చిన్న నవ్వే చాలు సిరులను పొందేవు।
కదనమేల రక్త కాంక్ష ఏల ॥
కంటి చూపే చాలు కలికి లోబడుటకు ।
వినుర బాలచంద్ర వినయ సాంద్ర ॥

**భావం :** చిరునవ్వుతోనే ఎదుటివాని మన్నను పొందగలము ఆ మన్ననే మనలను సంపన్నులను చేయుమార్గము చూపుతుంది, కను చూపుతోనే ప్రేమ పరస్పరము ఆకర్షింపజేస్తుంది. కత్తి యుద్ధాలతో చివరికి శవాలు మిగలుతాయి, శథిలాలు దక్కుతాయి.




48. ఆ.వె॥ జ్ఞాపకాలతెరల కాల్చి బూడిద జేసి।
చిన్న తనపు తనువు చిందులేయు ॥
ననుభవమ్ము నొంద నాడుమాపసిమూక।
వినుర బాలచంద్ర వినయ సాంద్ర ॥

**భావం :** ఆడంబరం బేల-తనమైతే ఆనందం బాల-తన మౌతుంది! ఒక్కసారి పసితనాన్ని గుర్తు తెచ్చుకుంటె అలువనీయని ఆటపాటలు అన్ని బాధ్యతలను మరిపిస్తాయి! ఆయువు పెంటేందుకు పనికోస్తాయి.

49. ఆ.వె.॥ స్వార్థ సౌఖ్యమెల్ల సంపదౌ నవినీతి ।
విశ్వశాంతి నొప్పు విధమె నీతి ॥
కలిసి బ్రతుక నేర్పు కాల్చేయు చెడ్డను ।
వినుర బాలచంద్ర వినయ సాంద్ర ॥



**భావం :** స్వార్థపరుల సంపద అవినీతికి గుర్తు, సకల జనులు నా వారనుటే నీతి, కలిసి బ్రతుకనేర్చుటే మనిషికి పరమ ధర్మం.




50. ఆ.వె.॥ ధనమొకటియే గాదు దానమ్ము ।
జేయగా దాసవృత్తి గూడ ధన్యుజేయు ॥
పారి పొంగు ప్రేమ పంచు రక్తము ధనమే ।
వినుర బాలచంద్ర వినయ సాంద్ర ॥

**భావం :** దానమువలననే పుణ్యము వస్తుంది. అది ధనవే కాదు, పరులపైనీవు చూపే ప్రేమ, చేసే సేవ, హితము కోరేతలంపు ఆపదలో చేయు రక్తదానము కూడా సంపదతో సమానమే.






51 ఆ.వె॥ కేల మోకరిల్ల కేసరి కాపాడు।
అంజ లొదుల దాని కన్న మౌదు ॥
బ్రతుకనేర్చు విద్య బలహీనతవరాదు।
వినుర బాలచంద్ర వినయ సాంద్ర ॥

భావం : సింహములాంటి బలవంతుడు దాసునివైతే రక్షిస్తాడు, ఎదురు తిరిగితే భక్షిస్తాడు, ప్రతిభ గలవానివైతే స్వతంత్రునివై నిన్ను నీవే కాపాడు కుంటావు.




52. ఆ.వె॥ ఏడ్పుతోనె పుట్టు నెల్ల జీవులిలన్ ।
ఏడ్పుతోనె ముగియు నేదియైన ॥
నడిమి రసములెల్లనవ్వుతో పంచవోయ్ ।
వినుర బాలచంద్ర వినయసాంద్ర ॥


**భావం :** ప్రపంచములో ప్రతి జీవి ఏడుస్తూ పుడుతుంది ఏడుస్తూనే మరణిస్తుంది. నడుమ నవరసాలు ప్రదర్శించే జీవనములో నవ్వులకే ఎక్కువ తావివ్వు.






53. ఆ.వె॥ చదువుచున్న వేళ సహన మతిశయించ।
విషయ జ్ఞాన మెల్ల విస్తరిల్లు ॥
నెనరు సుఖము పండి నెరవేరు జీవితం।
వినుర బాలచంద్ర వినయసాంద్ర ॥

**భావం :** ఓర్పుతో చదివినప్పుడు విషయ జ్ఞానము విపులంగా తెలుస్తుంది, ప్రేమతత్త్వం బోధపడి జీవితము సుఖమయ మవుతుంది.






54. ఆ.వె॥ ప్రజల దీవెనన్దె పరిశుద్ధు వయ్యేవు।
భిక్షమడుగు ప్రేమ బిడియపడక ॥
చావు సమయమందు చైతన్య పడనేల।
వినుర బాలచంద్ర వినయసాంద్ర ॥

**భావం :** మరణ కాలములో మంచివాడనౌతానంటె చెల్లునా? ఆయువుండగానె అందరి మన్ననలను పొందాలి, ఆ పుణ్యాన్ని ప్రేమతో భిక్షంగా సంపాదించాలి.




55. ఆ.వె॥ ఏది సుఖము దుఖమేది సంతోషమ్ము।
ఎఱుక దొరక నేరరెవ్వరైన ॥
చావు భయము లోనే సౌఖ్యంబు బుట్టెరా।
వినుర బాల చంద్ర వినయ సాంద్ర ॥

**భావం :** సుఖ, దు:ఖాల కారణము, ఉనికిని ఇదమిద్ధముగా నిర్ణయించ గల్గినవారు లేరు, సంఖాలపై కోరిక మాత్రము జీవితము అశాశ్వతమైనందుకే పుడుతుంది.





56. ఆ.వె॥ బాధలన్ని దాచి బలమున్నవాడిలా
కానిపించు తండ్రి కల్పతరువై
ముళ్ల కంప లైరి ముదిమిలో కన్నోళ్లు
వినుర బాల చంద్ర వినయ సాంద్ర

**భావం :** తన సంతానాన్ని ఆనందంగా వుంచడానికి తండ్రి శక్తికి మించిన చైతన్యవంతుడవుతాడు, కోరికలు తీర్చే దైవ వృక్షమ వుతాడు! కాని ఆతండ్రికి ముసలి తనములో సంతానం ముళ్ళకంపలా మారుతుంది.





57. ఆ.వె॥ ప్రాణులన్ని నీకు పరమాత్ముడై తోచ।
నీవె దైవ మోయి నిశ్చయముగా॥
మమత దేవుడవుతె మతము లొక్కటి గాదె।
వినుర బాల చంద్ర వినయ సాంద్ర॥

భావం : సమస్త జీవకోటిలో నీవు నీభగవంతుణ్ణి చూడగలిగితే నీవే దైవ స్వరూపుడవు! మమతలు దేవమైతే మతములన్నీ ఒక్కటే.




58. ఆ.వె॥ ఇష్టపడ్డవారి కేమేలు చేసినా ।
నీటినిసుక లోననింపినటులె ॥
కష్టపడెడు వార్ని గాయుటే సాయంబు ।
వినుర బాలచంద్ర వినయసాంద్ర ॥

**భావం :** ఇసుకలో నీటిని పోస్తే ఇష్టమైనప్పుడు తోడి ఇంకా శుద్ధ జలాని పొందవచ్చు, ఇష్టమైన వారికి చేసిన సహాయము పత్యుపకార కారణమౌతుంది. అది పుణ్యం కాదు. కాని తిరిగిరాని సహాయము దీనులకు చేసినదే, అదే పుణ్యంగా మారుతుంది.






59. ఆ.వె॥ కన్న వారి సేవకన్న పూజలవేవి।
కలిమి నివ్వలేవు కాంక్షలుడుగ॥
భవ్య భావ బంధ బాధ్యతల్ దాటించు।
వినుర బాల చంద్ర వినయ సాంద్ర॥

**భావం :** తల్లితండ్రికి చేసే సేవకన్నా దైవ పూజలేదు, ఇతర కర్మలేవి సంపదనివ్వవు, సౌఖ్యము నివ్వవు, ముక్తి నివ్వవు. కన్నవారి దీవెనలే నీకు ముక్తినిస్తాయి.





60. ఆ.వె॥ దైవ మంటె ప్రేమ దాస్యమే బ్రతుకన్న।
జన్మ మంచి కోరు జనము కొరకే ॥
చావు మోక్ష పథము సాధించటానికే।
వినుర బాల చంద్ర వినయ సాంద్ర॥


భావం : ప్రేమయే దైవము, దాస్యమే జీవితం, మంచికొరకు జన్మ, మోక్షముకొరకే మరణము.






61. ఆ.వె॥ బ్రతుక నిచ్చు విద్య బడిలోన నేర్చేవు।
బ్రతుకు నిచ్చు విద్య బ్రహ్మ నేర్పు॥
బ్రతికి బ్రతుక నిచ్చు భావనే దైవంబు।
వినుర బాల చంద్ర వినయ సాంద్ర॥

భావం : బ్రతికే విద్య విద్యాలయములో నేర్చుకుంటే సాటివారి బ్రతుకు కోరే విద్య పుట్టుకతో వస్తుంది, బ్రతకి బ్రతుకనిచ్చే విద్యయే దైవము.







62. ఆ.వె॥ కోట గోడల వలె కొమ్ముగాచి మనిషి ।
పాక కూపమందు పడుట నాపు ॥
విలువ లెంచి నోళ్లు విను వీధి రాజిల్ల ।
వినుర బాల చంద్ర వినయ సాంద్ర ॥

**భావం :** పాటించే విలువలే ప్రహరీ గోడలై పాప కూపములలో పడే ప్రామదమునుండి రక్షిస్తాయి. రాజులుగా, రాజ పూజితులుగా మార్చ గల్గుతాయి. తారలుగా మార్చి గగనంలో ప్రకాశింప జేస్తాయి.




63. ఆ.వె॥ అహము చంపుకొన్న నన్నియు సమకూరు।
పావనమ్ము చేయు పంచు ప్రేమ ॥
మమత లొకటే కురియు నపకార గుణమీడి।
వినుర బాలచంద్ర వినయసాంద్ర ॥

**భావం :** నేను నాది అను భావనను వీడితే అన్నీ నీవే అవుతాయి. అప్పుడు ప్రేమ తప్ప నీలో ఏదీమిగిలియుండదు అపకారం గుణం నశించి మమతలు కురుస్తాయి.




64. ఆ.వె॥ ఎత్తు బలము నిడివి నెన్నింటినో త్రోయు।
నహమశుద్ధ ధర్మ మాచరించ॥
తలప లేదు సృష్టి తత్వమ్ము నెప్పుడు।
వినుర బాలచంద్ర వినయసాంద్ర॥

**భావం :** విరాట్ స్వరూపమైన ఈ సృష్టిని మనిషి అహంకరం చిన్నదిగా చూపుతుంది.


65. ఆ.వె॥ నిజమైన గాని యది నిష్టూరమైనచో।
ఫలిత మూహనుంచి పలికి నపుడు॥
అనృతమ్ము కూడ యమృతమవునోయి।
వినుర బాల చంద్ర వినయ సాంద్ర॥

**భావం :** దుఃఖింపజేసే సత్యాన్ని తాత్కాలిక అబద్ధంగా మార్చితే అనూహ్య ఉపద్రవాన్ని ఆపగలము.



66. ఆ.వె॥ చేతనత్వ మున్న చేతు లొంటరి గానే।
జడము జీవ మవ్వ జేయగలవు ॥
కఠిన శిలలు కూడా కరుగును మునివేళ్ళ।
వినుర బాల చంద్ర వినయ సాంద్ర ॥

భావం : చైతన్యవంతమైన చేతులు ఒంటరివే అయిన జడపదార్థమును కూడ సజీవ యుక్తము చేయగలవు. కఠిన శిలలను కూడా వెన్నలా మార్చగలవు.





67. ఆ.వె॥ కడలినెగసె డలలు కాల ప్రవాహమ్ము।
గతము నొదలి వేయు గమన గతులు ॥
మనిషి గతముతోనే మనుగడ సాగేను।
వినుర బాల చంద్ర వినయ సాంద్ర ॥

భావం : సముద్రపు అలలకు, సాగే కాలానికి గతముండదు. మనిషి మాత్రము గతమును మరిచితే భవిష్యత్తే ఉండదు.

68. ఆ.వె॥ కీడు ప్రతిగ మేలు కే దైవమున్నది ।
పగల నొదలి ప్రేమ పంచుమోయి ॥
శత్రుతతిని గెల్వ శమదమాదులె త్రోవ ।
వినుర బాలచంద్ర వినయసాంద్ర ॥

**భావం :** ఎంతో మేలు జరగడానికే మనకు కీడు జరిగి వుండవచ్చు. దుర్భావనను వదిలి ప్రేమను పంచుదాం. శత్రువులనైన క్షమించడం లోనే దైవత్వమున్నది.




69. ఆ.వె॥ అణువణువు కవసర మాదరించు ప్రేమ ।
సృష్ఠి సాగి మాగు సూత్ర మఱయ ॥
జీవితమ్ము నిచ్చు జీవింప జేయును ।
వినుర బాలాచంద్ర వియసాంద్ర ॥

**భావం :** ప్రతి అణువులో ప్రేమ నిండి సృష్టిని స్థిర పరుచుచున్నది. జీవులకు జీవితాన్నిచ్చి ఆనందిప జేయుచున్నది.




70. ఆ.వె॥ మురిసి కురియు కంటి ముత్యాల భాష్పాల।
నక్షిత లనుకొందు రభయ భటులు ॥
సేవితు చిఱునవ్వు చెరలోని బంధితుల్।
వినుర బాలచంద్ర వినయసాంద్ర ॥

**భావం :** కృతజ్ఞతతో కురిసిన కన్నీళ్ళు మేలు చేసిన వారిని దీవించే అంక్షితలు. దు:ఖము బాసినవారి చిరునవ్వు కనికరము చూపిన వారిని కట్టివేయును.






71. ఆ.వె॥ అమ్మ నెవడు బ్రోచు నతిశయమ్మీ మాట।
ఆవుకూడ యట్టి యంశమేర ॥
సాదు మనిషి నావు, సాధుజంతువుగాదు।
వినుర బాలచంద్ర వినయసాంద్ర ॥


**భావం :** కన్న తల్లిని సంరక్షిస్తున్నాను. అనడము ఎంత ప్రగల్బమో! గోమాతను పోషిస్తున్నాము అనడం కూడా అంతే! ఆవును మనిషి ఎప్పుడూ సాదలేడు! గోమాతలే మానవాళిని సంరక్షిస్తున్నవి.






72. ఆ.వె॥ బ్రతుక నేర్చు విద్య, బంధు గణము, ఆస్థి।
సగటు మనిషి వారసత్వ మవగ॥
అడుగు జాడలిడె దరసమాన్యులెందరో।
వినుర బాల చంద్ర వినయ సాంద్ర॥

భావం : వారసులకు అందరు బ్రతికే విద్యను, సంపత్తిని వారసత్వంగా ఇస్తే, కొందరు కారణ జన్నులు లోకమంతటికి తమ నడతను నడకతో ముద్రించిన అడుగు జాడలనే వారసత్వ ఆస్తిగా ఇస్తారు.




73. ఆ.వె॥ కూర్మి నెదుట చూపి కుత్సితంబెదదలో।
దాచి వంచన చేయు దైత్య గుణులు ॥
మనిషి ముఖము వెనుక మారీచు లైయుంద్రు।
వినుర బాల చంద్ర వినయ సాంద్ర ॥


**భావం :** అందమైన ముఖము వెనుక అనాకారి ఆలోచనలు ఎన్నో, మారీచులు ఎందరో మన ఆప్తులుగా అనిపిస్తారు





74. ఆ.వె॥ నిస్సహాయు మేను నిముర గలుగు చేతు।
లొంటరైన నేమి వటముగాదె ॥
సేద తీర్చ గలవు చెలిమినెవ్వరినైన।
వినుర బాల చంద్ర వినయ సాంద్ర ॥

**భావం :** నిస్సహాయులైన వారిని ప్రేమతో నిమిరి ఓదార్చెడి చేతులు ఒంటరైనానేమి అవి మహా వృక్షమైన మఱ్ఱిలా సేదదీర్చే నీడలౌతాయి.






75. ఆ.వె॥ చిత్రమైన గీయి చిత్తైన చేసుకో ।
బ్రతుకు కుంచె నీదె ప్రతిభ నీదె ॥
అమరగల్గు రంగు లద్దనేర్చి తివేని ।
వినుర బాల చంద్ర వినయ సాంద్ర ॥

భావం : నీ జీవిత రూప నిర్మాణము నీచేతిలోనే వున్నది. నీ ప్రతిభతో అందంగా గీయగలుతావో, అనాకారిగా మార్చుకుంటావో అంతా నీ ఇష్టం.




76. ఆ.వె॥ ప్రతిభ గల్ల చేయి ప్రళయాన్ని ప్రణయాన్ని।
తాండవింపజేయు తలచుకొన్న॥
చేతు లెన్నైనేమి చేతలొక్కని వవును।
వినుర బాల చంద్ర వినయ సాంద్ర॥

**భావం :** నేర్పు గలవారు నిర్మించగలరు, కూల్చగలరు కూడా. అతని అభిప్రాయమే ఆదేశ మౌతుంది అతని చేతలను అన్ని చేతులు అనుసరిస్తాయి.



77. ఆ.వె॥ సంఘసేవ కెవరు సాహసింతురో వారి ।
సాటి వారలెవరు సాయపడరు ॥
పరుల గొప్ప నెపుడు ప్రణుతింతు రాప్తులై ।
వినుర బాల చంద్ర వినయ సాంద్ర ॥

భావం : సహచరులెప్పుడూ మన గొప్పతనాన్ని గుర్తించరు. మనము చేసే మంచిపనులకు వారు ఎప్పుడు తోడుండరు ప్రతిగా శల్యసారథ్యం చేస్తారు.



78. ఆ.వె॥ తప్పు జేసి నోడు తప్పించుకోజాల ।
కొప్పుకున్న శిక్ష వరమె యగును ॥
కప్పి పుచ్చ జూడ కన లేదు శాంతిని ।
వినుర బల చంద్ర వినయ సాంద్ర ॥

భావం : నేరస్థుడు తప్పును ఒప్పుకుంటే తగిన శిక్షి పరిమితమై మాత్రమే పడుతుంది, కాని తననేరాన్ని దాచిన వానిని ప్రతిక్షణం శిక్ష వెంటాడుతూ తాను జీవితాంతం అనుభవింప జేస్తుంది.






79. ఆ.వె॥ నింగి నంబుది నవని నింపార గనుమెంత ।
నిరతి తన కుశలత నతడు జేసె ॥
చాటు మాత్మ సుఖుని సాయమ్ము సేవతో ।
వినుర బాలచంద్ర వినయసాంద్ర ॥


**భావం:** ఎంతో నైపుణ్యంతో ఈ ప్రకృతిని సృష్టించిన భగవంతునికి కృతజ్ఞతలను ధీనుల సేవతో చాటుదాము.






80. ఆ.వె॥ చెడని చేవ వీవె సేవ ప్రేమయు నీవే ।
శక్తి శౌర్య స్ఫూర్తి చతురతీవె ॥
మేలు తలతు దేవ మేను నంటే యుండ ।
వినురబాలచంద్ర వినయసాంద్ర ॥

భావం: నసించని బలానివి నీవే, సేవ ప్రేమ తత్త్వానివి నీవే, శక్తి శౌర్య స్ఫూర్తివి నీవే, చాతుర్యకుశలత నీవే, అయ్యి నడిపించిన ఓ పరమాత్మ, నీవు నిరంతరం నాతోపాటే వున్నందుకు ఈ జన్మకు కృతజ్ఞుడను.






81. ఆ.వె॥ జీవితాని కొక్క జిజ్ఞాస యుండాలి।
ప్రముఖ పాత్రనొప్పు పథము వెదుక॥
పరమపదమునొంది బ్రతుకాలి నిత్యమై।
వినుర బాలచంద్ర వినయసాంద్ర॥


**భావం:** ప్రతివానికి ప్రపంచంలో ప్రముఖునిగా బ్రతకాలనే కాంక్ష సజీవంగా వుండాలి. చనిపోయిన తరువాత కూడా లోకుల మతులలో బ్రతికే తపన వుండాలి.






82\. ఆ.వె॥ తోడ బుట్టినోరి తొలిస్ఫూర్తి కతము న।
వని కుటుంబ మయ్యె వరలు చుండె ॥
ఋణము దీర్తు ప్రేమ ఋషి ధనమ్ముగ నిచ్చి ।
వినుర బాలచంద్ర వినయ సాంద్ర ॥

భావం: నా తోడబుట్టిన వారి ప్రేరణతో ఈ ప్రపంచవే నా కుటుంబమైనది. నాకు ప్రేరణనిచ్చిన వారి ఋణమును పేదవానినై నేను ఏమి ఇచ్చి తీర్చుకోగలను ప్రేమ తప్ప.




83. ఆ.వె॥ పరువు పెంచి పొగడ బరువవ్వు బాధ్యతల్ ।
మోయు శక్తి వినయమొలుక బొందు ॥
సంతసాన సాగ సామాన్యువై బ్రతుకు ।
వినుర బాలచంద్ర వినయసాంద్ర ॥

**భావం:** పురస్కారాలు, సన్మానాలు వాటిని పొందిన వానిని బాధ్యతలను పెంచి బరువును హెచ్చిస్తాయి. పెరిగిన బరువును వినయమనే శక్తితో మోయాలి. నిరాంబర జీవితమే నిత్య సంతోషాన్నిస్తుంది.



84. ఆ.వె॥ మందగమనమైన మంచినెంచుటే మేలు।
చెరనుబెట్టు నిన్ను చెడ్డనడత॥
ఎంచుకోర నీకికేది సుఖమిచ్చునో।
వినుర బాలచంద్ర వినయసాంద్ర॥

**భావం:** నిదానముగా గుర్తింపబడినా మంచిని ఎంచుకొనుటే మేలు. చెరసాలలో పెట్టించు చెడ్డ పని ఏల, ఏది చేయాలో నిర్ణయించుకోవడంలోనే సుఖ, దు:ఖాలు పంచుకోబడుచున్నాయి.

85. ఆ.వె॥ మధుర జ్ఞాపకాలే మనిషి కాత్మ బలము ।
బాధలెల్ల బాపు బలము నిచ్చు ॥
గడచి నాపదలెల్ల గంభీర సుఖమేర ।
వినుర బాల చంద్ర వినయ సాంద్ర ॥



భావం : మధుర స్మృతులు బ్రతుకుపై ప్రేమ బెంచి, వర్తమానములోని ఆపదలను దాటే సోపానాలవుతాయి. గడిచిన ఆపదలు మనలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి.








86. ఆ.వె॥ కోరిక బ్రతికించు కొన్నాళ్ళు కొన్నేళ్ళు ।
ఆశబ్రతుక జేయునంతువరకు ॥
ఆశయమొకటేర యమరత్వ మిచ్చేది ।
వినుర బాల చంద్ర వినయ సాంద్ర ॥

భావం : కోరికలు కోరెడి వయస్సు తీరెడి వరకు బ్రతికిస్తే ఆశలు వయస్సు తీరే వరకు బ్రతికిస్తాయి. కాని ఆశయాలు చచ్చినా బ్రతికిస్తాయి.





87\. ఆ.వె॥ సచ్చరుతులతోనే సాయమందుము గాని।
ఖలుల కానుకెపుడు గాన బోకు॥
తరుణమెంచి ఋణము తరువయ్యి దీర్చుకో।
వినుర బాల చంద్ర వినయ సాంద్ర॥

**భావం :** ధర్మ పరుల దానాన్నె తీసుకో, అవినీతిపరుల సొమ్ము అవకాశము బట్టి నిన్నూ ఆపదలోకి లాగవచ్చు. సాయమిడిన వారికి చెట్టులా ఋణము తీర్చుకోవడం ఉత్తముల

88. ఆ.వె॥ అనుభవాన మూఢుడజ్ఞానమును వీడు।
కపటి జ్ఞాని వోలె కానిపించు ॥
సత్య శీలి ఘనత చచ్చాకే జగ మెరుగు।
వినుర బాల చంద్ర వినయ సాంద్ర ॥

**భావం :** అనుభవాల ద్వార మూఢుడు అజ్ఞానాన్ని వీడే అవకాశముంది, జ్ఞాని వలె నటించే వాడు ఎన్నడూ కపటత్వాన్ని వీడలేడు, సత్య నిరతి గల వాళ్ళ ఘనత చనిపోయిన తర్వాతనే తెలుస్తుంది.




89. ఆ.వె॥ ఒంటి వ్రేలు తోడ నొఊగున దేముంది।
పిడికిలైన కొండ పిండిగొట్టు ॥
ఐకమత్య బలము నార్యోక్తిగా నమ్ము।
వినుర బాలచంద్ర వినయసాంద్ర ॥

**భావం :** సంఘముతో సాగని మనిషి సాధించేది సూన్యం, ఐదు వేళ్లు కలిస్తేనే పడికిల వుతుంది. ఆ పిడికిలే ఐక్య మత్యము, ఐకమత్యమే 'మహా బలం.'





90. ఆ.వె॥ దాచలేవు నీవు ధరణిలో దేనిని ।
దాగి యుండ గలవు దాన మిడక ॥
వచ్చి పంచు వాడు వసుధ నింకొకడుండు ।
వినుర బాల చంద్ర వినయ సాంద్ర ॥

భావం : లోభి వయ్యి దానమియ్య కుండా దేనిని దాచలేవు, కాని నీవు దాగగలవు. నీవు దాచిన సంపదను అనుభ వించేందుకు పుట్టిన వానిని మాత్రము ఆపలేవు.




91. ఆ.వె॥ బ్రతుక నీయి చాలు బ్రతికించ పనిలేదు।
కూడ దెచ్చుకుండు కూడు జీవి॥
బాట సారులంత బలి చక్రవర్తులే।
వినుర బాల చంద్ర వినయ సాంద్ర॥

**భావం :** ప్రతి జీవికి తనకు తానే బ్రతుక శక్తిని భగవంతుడు ఇచ్చి యున్నాడు, ఎవ్వరూ ఎవరిని బ్రతికించే అవసరము లేదు, అన్ని ప్రాణులకు అన్నం వెంటనే యుంటుంది. రక్షకుల మనేవారెల్ల రక్షింపబడేవారే.




92. ఆ.వె॥ నలుగురొప్పు పనులు నాంచక జేసెయ్యి।
చిన్న పెద్ద వన్న చింత నొదిలి ॥
గొప్ప పనులు లేవు మంచి పని జేయుటే।
వినుర బాల చంద్ర వినయ సాంద్ర ॥

భావం : చిన్నపని, పెద్ద పని అని ఏదీ లేదు, నలుగురికి ఉపయోగపడే పనులు ఆలస్యము చేయకుండా చేయ్యాలి. అవే శాశ్వతముగా నిలుస్తాయి. అవియే గొప్ప పనులు.




93. ఆ.వె॥ సాయమెవడు జేయు స్వార్థ చింతన లేక।
కడకు కీర్తికైన కలువరించు ॥
ప్రాణమిచ్చి కొనవె పంచ భూతాలైన।
వినుర బాల చంద్ర వినయ సాంద్ర ॥

**భావం :** ప్రతిఫలాపేక్ష లేకుండా ప్రపంచంలో ఎవరూ సహాయం చేయరు. కడకు కీర్తినైన ఆశిస్తారు. సృష్టికారకమైన పంచభూతాలు సైతం ప్రాణుల నుండి మృత్యువును ఆశించి తమ సహాయ ప్రతిఫలాన్ని పొందుతున్నాయి.





94. ఆ.వె॥ సకల జీవులందు సహజ ధర్మమే యుండు।
మనిషి ధర్మమేదో మతిన లేదు॥
నడుమ మారి వీడు నరజంతువాయెరా।
వినుర బాల చంద్ర వినయ సాంద్ర॥

భావం : సృష్టిలోని ప్రతి జీవికి స్పష్టమైన ధర్మమున్నది. కాని ప్రతి అనుభూతికి ఒక ధర్మమున్న మానవుడు స్వార్థముతో ధర్మ దూరుడై పశువు కన్న హీనుడౌతున్నాడు.





95. ఆ.వె॥ చెబితె చేయు వాడు చేసినంతే చేత।
పురుడు బోసుకోదు పుడమినేది ॥
ఇష్టమైన చేతలీ సృష్టి మూలాలు।
వినుర బాల చంద్ర వినయ సాంద్ర ॥

భావం : మొక్కు బడిగా పని చేసెడి వానితో ఫలితము శూన్యము. ఇష్టంగా కష్టపడేవాడే అద్భుత సృష్టి చేయగలడు.



96. ఆ.వె॥ ఆనవాలు లక్ష్మి యంగట్లో సొమ్ముకు।
అమ్మ - కొనగ జెల్లు నంతవరకె॥
శాంతి సౌఖ్యములకు శారదే సాధనం।
వినుర బాల చంద్ర వినయ సాంద్ర॥

**భావం :** లక్ష్మి కేవలము మారకపు వస్తువే, కాని సరస్వతి సకల సుఖసంపదలకు సృష్టికి కారణము.



97. ఆ.వె॥ రక్తము చెమటైన రాశి నొందు ధనము।
చెమట రక్తమైతే చెడును మేను॥
వాడ నేర్పు లేని వనరెల్ల నరకమే।
వినుర బాలచంద్ర వినయ సాంద్ర॥

**భావం :** శ్రమవల్ల రక్తము చెమటగా మారుతుంది! వాత్యలతో చెమట రక్తమౌతుంది. మంచి, చెడుల ఫలితాలు మనము ఆచరించే కర్మలపైనే ఆధారపడి వున్నాయి.





98. ఆ.వె॥ కలలు గనుము గాని కలలందె బ్రతుకకు ।
తెలియు మోయి రోజు తెల్లవారు ॥
సానుభూతి లేని సత్యమే సాక్షమ్ము ।
వినుర బాల చంద్ర వినయ సాంద్ర ॥

భావం : కలలను నిజము చేసుకోవాడానికే బ్రతకాలి, కాని కలలలో మాత్రమే బ్రతుకరాదు. ఎందుకంటే నిజం ఇచ్చే సాక్ష్యము నిష్ఠూరంగానే వుంటుంది.





99. ఆ.వె॥ చెప్ప వినని వాడు చెప్పనీయని వాడు।
చెప్ప వినియు నేర్చి చెయ్యనోడు ॥
గొప్పతనము గోరి గోదారి నెదురీదు।
వినుర బాల చంద్ర వినయ సాంద్ర ॥

భావం : మూర్ఖుడైన వాడు, చెప్పనీయడు, చెప్పినావినడు, ఒక వేల ప్రయత్నపూర్వకంగా వినిపించినా చెయ్యడు. వాని గొప్పతనము చాటేందుకు ఎన్నో వికృత చేష్టలు చేస్తాడు.



100. ఆ.వె॥ యశము నొందు కర్మలెంచి సేయకుమురా ।
వంచనర్థమౌవ్వు నంచితులకు ॥
ఇహ పరంబుల సుఖమీయడేదేవుడు ।
వినుర బాల చంద్ర వినయ సాంద్ర ॥

భావం : కీర్తి పొందడానికి చేసే ప్రతికర్మతో సుఖాన్ని పొందుతూ సమాజ వంచనకు వాడకు, కీర్తి భగదర్పితము కొరకు మాత్రమే నని గుర్తించు, ఎందుకంటే ఈ కీర్తి సాక్షమే నీమోక్ష ప్రాప్తికి సాధనము.





101. ఆ.వె॥ ధనము గొన్న యశము దాచిపెట్టిన నిప్పు ।
త్యాగమిడిన కీర్తి తార స్ఫూర్తి ॥
మనసు పొగడలేని మనిషికేదిర సుఖం ।
వినుర బాల చంద్ర వినయ సాంద్ర ॥

భావం : అమ్మితే కొనినట్టి కీర్తి నిప్పులాంటిది సుమా! త్యాగముతో సాధనతో సంపాదించిన కీర్తి ఆకాశములో తారలా వెలుగుతుంది. ఆత్మానందాన్ని ఇవ్వని గౌరవము ఆత్మ హత్యాసదృశమే.



102. ఆ.వె॥ గతము మరచి కాల గమనాన్ని గాంచక ।
భవిత నూహనుండి బారద్రోల ॥
మరణ మేల వచ్చు మహిలోన ప్రాణికి ।
వినుర బాల చంద్ర వినయ సాంద్ర ॥

భావం: భవబంధాలను తెంచుకొని బ్రహ్మజ్ఞాన సంపన్నులైన వారు కాలాన్ని వాడరు వారిని కాలమూ వాడదు అప్పుడు కాయము నశించదు. అట్టి వారే సజీవసమాధి యౌతారు, వారు కాలాతీతులు వారికి మరణముండదు.





103. ఆ.వె॥ ఆలోచనెంతున్న నవధి దాటగ లేవు ।
సృష్టి చేయలేవు సెలగ లేవు ॥
మట్టి కుండ జేసి పట్టేవు నీళ్ళంతె ।
వినుర బాల చంద్ర వినయ సాంద్ర ॥

భావం : పరిపూర్ణ జ్ఞాన పరాకాష్ట కూడా పరిమిత శక్తినే పొందగలదు, అది ప్రకృతి శక్తి పరిధిలోనే యుండగలదు, మట్టిని కుండ జేయగలదు, నీటిని కుండలో నింపగలదు కాని మట్టిని చేయలేదు, నీటిని సృష్టించలేదు.





104. ఆ.వె॥ పేదరికములోనే పెన్నిధి కులమౌను ।
సంఘ జీవై బ్రతుక సాకె మతము ॥
ఆస్థులధికమవుతె నడుగంటు నీ రెండు ।
వినుర బాల చంద్ర వినయ సాంద్ర ॥

భావం : పేదరికములో కులమే ధనము, ఐక్యమత్యానికి మతమే బలము. 'సంపన్నులకు ఈ రెండూ వర్తించవు'




105. ఆ.వె॥ గోవింద యనగానే కోరింది చేరువై।
నాందిపల్కు దివ్య నాటకముకు ॥
ఓడకుండ నాట నొప్పించి గెలిపించు।
వినుర బాలచంద్ర వినయ సాంద్ర ॥

**భావం :** ఈ జీవన నాటకములో భగవంతుని నామస్మరణనే మనను రంగస్థలముపై గెలిపిస్తుంది. వేదిక దిగిన తరువాత తరింపచేస్తుంది.

106. ఆ.వె॥ నమ్మకంబు పులిని నట్టింట నాడించు।
నటన సేతువేని నమిలి మ్రింగు ॥
సాక్షమిష్టపడని స్వార్థంబె నమ్మకం।
వినుర బాల చంద్ర వినయ సాంద్ర ॥

**భావం :** అహంబ్రహ్మాస్మియను కొను స్థాయిని సాధించినవాడు సకల ధర్మ సంరక్షకుడౌతాడు, అట్టి వాని మనో బలానికి ధర్మమే రక్షణాగ నిలుస్తుంది. వాడు క్రూర మృగములను సహితము కుందేళ్ళుగా భావిస్తాడు!



107\. ఆ.వె॥ దానమిచ్చునప్పుడు దర్పాన్ని జూపిన ।
ధనము నవ్వివాని దశను మార్చు ॥
తాను మాధ్యమముగ తలపోయ ధన్యుడౌ ।
వినుర బాల చంద్ర వినయ సాంద్ర ॥

**భావం :** ఏది నాది కాదని దానము చేయువానికి ధర్మమే రక్షణగా వుంటుంది. ధనమే వాని ననుసిరిస్తుంది. అంతానాదే యనువానిని అంత్యకాలం వెక్కిరిస్తుంది.





108. ఆ.వె॥ మంగళమపురుప మానవత్వానికి ।
మంగళ మనసూయ మతులకెల్ల ॥
మంగళ మగు గాక మన లోని మనిషికి ।
వినుర బాల చంద్ర వినయ సాంద్ర ॥

భావం : అనసూయా పరులకు, అపురూప మానవతా వాదులకు మంగళమగు గాక.






# సమస్తలోకా సుఖినోభవంతు

**ఓం శాంతి: శాంతి: శాంతి:**